జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్
## జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 22 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

పీ హెచ్ సి లో ప్రసవాల సంఖ్య పెంచండి

మాతా శిశు మరణాలను నివారించాలి

ఆరోగ్య మహిళ పై విస్తృత అవగాహన కల్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో మిగతా 2 లో...



## మద్యం సీసాలపై...
## సిండికేట్ సంతకం..?

2 లో..

- బెల్ట్ షాపుల కోసం ప్రత్యేకంగా దుకాణం
- తనిఖీలు చేసేది సిండికేట్ సభ్యులే
- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు

◆ హుజూరాబాద్, ప్రజాజ్యోతి

ఓ ప్రభుత్వ శాఖనే తమ చెప్పుచేతుల్లో పెట్టుకొని సిండికేట్ ముఠాగా ఏర్పడి నిర్భయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండడంతో వారి ఆగడాలు అన్నీ ఇన్ని కావు. అధికారులు చేయాల్సిన తనిఖీలు సైతం ఈ సిండికేట్ ముఠానే చేస్తుందంటే వీరి దందా ఏ స్థాయిలో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

## రైతుల వివరాలు నమోదు చేయాలి

ఆధార్ కార్డు లింక్ త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:*

రైతు వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించచన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ శనివారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా అగ్రికల్చర్ ఏవోలు ,డి సి ఓ లు , హార్టికల్చర్, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ వారిగా ఆయిల్ ఫామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారిగా నమోదు వివరాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈకేవైసీ కానీ 2600 మంది రైతులకు కచ్చితంగా వారి వివరాలను మిగతా 2 లో...

## ఇటుక బట్టి వలస కార్మికురాలి మృతి

*సుల్తానాబాద్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)*

ఇటుక బట్టిలో ఒడిస్సాకు చెందిన ఇటుక బట్టి కార్మికురాలు లక్ష్మీగౌరి శనివారం ప్రమాదవశాస్తు కాలు జారీ చనిపోయింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామ శివారులోని ఎస్బీఐ బ్రిక్స్ కంపెనీలో ఒడిస్సా రాష్ట్రంలోని దారమున్నా మండలంకు చెందిన దంపతులు ముకుందో గౌరి–లక్ష్మీగౌరిలు గత 15రోజుల క్రితం పనిలో చేరారు. శనివారం లక్ష్మీగౌరి ఇటుక తయారు చేసి పని ముగించుకొని మద్యాహ్నం స్నానం చేసేందుకు స్నానాల గట్టం వద్ద స్నానం చేస్తూండగా ప్రమాదవశాస్తు కాలు జారీ కింద పడగా తలకు తీవ్ర గాయం కాగా స్థానికులు వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికన మృతి చెందినట్లు తెలిపారని తెలిపారు. పూర్తి వివారలు తెలియవల్సి ఉంది.

### ఉపాధి లేక పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికుల కష్టాలు

ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటికోసం కడుపు చేత పట్టుకుని పని కోసం వేల కిలో మీటర్లు వచ్చిన వలస కార్మికులు కష్టాల జీవనం సాగిస్తున్నారు. రెక్కడితే గాని డొక్కాడని కార్మికులు కష్టాల నడుమ కన్నీళ్ల జీవనం మిగతా 2 లో...



## ధ్యానం, యోగాతోనే మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యం...

శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలం

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:*

సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారత దేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని వీటితో మానసిక, శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు. అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవను వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం,యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మిగతా 2 లో...

## ధ్యానం, యోగాతోనే మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యం...



(మొదటి పేజీ తరువాయి...)

మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం ,యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనంద కర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఈ సందర్భంగా యోగ శిక్షకుల తో కలసి ఎస్పీ అధికారులు,సిబ్బంది ధ్యానం ,యోగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్ ,రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల వివరాలు నమోదు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

నమోదు చేయాలని అన్నారు. అలాగే రైతుల యొక్క ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలి అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఆయిల్ ఫామ్ సాగును క్లస్టర్ల వారిగా రైతులను మోటివేట్ చేస్తూ రైతులతో ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ క్లస్టర్ల వారిగా ఆయిల్ ఫామ్ సాగుని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అగ్రికల్చర్ ఏవోలు, డిసిఓలు, హార్టికల్చర్, అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ విద్యార్థి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి,**

హ్యాండ్ బాల్ కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినదని, ఒలింపిక్స్ లో ప్రత్యేకత కలిగినటువంటి క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ ప్రాంగణంలో విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించినందుకు, ప్రతిభ చాటినందుకు ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరిచే విధంగా నిపుణులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు సైతం ఎంపిక చేసి అన్నివనరులను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో అకాడమీకు చెందినటువంటి పీ.పార్ధు రెడ్డి పంజాబ్ లోని లుధియానాలో నిర్వహించినటువంటి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారు ప్రశంసించారు. అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి క్రీడా స్ఫూర్తిగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్యం సీసాల పై.... సిండికేట్ సంతకం...

**హుజురాబాద్, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

ఓ ప్రభుత్వ శాఖ నే తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని సిండికేట్ ముఠాగా ఏర్పడి నిర్భయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండడంతో వారి ఆగడాలు అన్నీ ఇన్ని కావు. అధికారులు చేయాల్సిన తనిఖీలు సైతం ఈ సిండికేట్ ముఠానే చేస్తుందంటే వీరి దందా ఏ స్థాయిలో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వీరి ఆగడాలపై ఫిర్యాదులు చేసిన, వార్తా కథనాలు ప్రచురితమైన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే సిండికేట్ దారులకు అధికారులకు ఎంత సాన్నిహిత్యం ఉందో తెలుస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవలసిన అధికారులే సిండికేట్ ముఠాకు వంత పాడుతుండడంతో వీరి దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. హుజురాబాద్ ఎక్సైజ్ శాఖ పరిధిలో సుమారు 17 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆయా షాప్ ల యజమానులంతా సిండికేట్ గా మారి బెల్ట్ షాపు నిర్వహించే వారికి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపులకు విక్రయించే మద్యం సీసాల పై "సిండికేట్ సంతకం" ఉండాల్సిందే. లేనట్లయితే బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద ఉండే మద్యం సీసాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తున్నారు.

### - తనిఖీలు చేసేది సిండికేట్ సభ్యులే

ఒక్కో గ్రామంలో సుమారు నాలుగు నుండి పది వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మేందుకు సిండికేట్ నియమ నిబంధనలు ఏర్పాటు చేసింది. ఆ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే బెల్ట్ షాప్ మూసివేయిస్తున్నారు సిండికేట్ సభ్యులు. సిండికేట్ పరిధిలోని బెల్ట్ షాపులలో సిండికేట్ సంతకం లేని మద్యం విక్రయిస్తే జరిమానాలు విధిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణను పర్యవేక్షించేందుకు సిండికేట్ సభ్యులు ఏకంగా తనిఖీలు చేసేందుకు ఒక టీంను ఏర్పాటు చేసింది. గతంలో ఎక్సైజ్ శాఖ చేయాల్సిన విధులన్నీ సిండికేట్ సభ్యులే చేస్తుండడం కాస్త విడ్డూరంగా ఉన్న అది మాత్రం నూటికి నూరుపాళ్లు సత్యమే.

### - అధికారాలు బదిలీ చేశారా...?

ఎక్సైజ్ శాఖ అధికారాలను సిండికేట్ సభ్యులకు బదిలీ చేశారా...? లేదా ఎక్సైజ్ శాఖలోనే సిండికేట్ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చారో...? అర్థం కావడం లేదని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఏకంగా సిండికేట్ దారులు నలుగురు సభ్యులతో బెల్ట్ షాపులను తనిఖీ చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఇటు వైన్ షాప్ లపై, అటు బెల్ట్ షాపులపై ఎలాంటి పర్యవేక్షణ చేయని ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్టా... ? లేనట్టా అనే ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాలను తనిఖీ చేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలకు తావిస్తుంది.

### - కల్తీ మద్యం విక్రయాలు

అడ్డుకోవాల్సిన అధికారులు అండగా ఉండడంతో మద్యం వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అధికారులు మద్యం దుకాణాలను తనిఖీలు చేయకపోవడంతో మద్యాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. ఇదంతా బాహాటంగానే జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

### - "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు

మద్యం వ్యాపారులు ఇష్టానుసారంగా విక్రయాలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు "మామూలు"గా తీసుకోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న అటువైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కల్తీ మద్యాన్ని సైతం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న తనిఖీ లు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు. నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు.



### ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి

తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చన్నారు. టశుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు. ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు.

### మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు

ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ వో వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి వలస కార్మికురాలి మృతి

(మొదటి పేజీ తరువాయి...)

సాగిస్తున్నారు. సుల్తానాబాద్ మండలంలోని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే వలస కార్మికులు ఎంతమంది, ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు.? ఎక్కడ నివాసముంటున్నారు.? వారికి జీతం ఎంత ఇస్తున్నారు..? తదితర వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద ఉండాల్సి ఉంటుంది . కార్మిక గుత్తేదారు నుంచి కార్మికులను దిగుమతి చేసుకుని ఆ కార్మికులకు కనీస మౌలిక సౌకర్యాలు సైతం కల్పించకుండా ఒకే గదిలో 5 నుంచి 10 మందిని ఉంచి వారి శ్రమను గుత్తేదారులు, పారిశ్రామికవేత్తలు దోచుకుంటున్నారు. నిబంధనల మేరకు 8 గంటల పని విధానం ఉంటే ఇక్కడ 12 గంటలు పనిచేయించుకుంటున్నారు. వేతనాలు సైతం తక్కువగానే ఇస్తున్నారు. ఒక్క రోజు విధులకు హాజరు కాకపోయినా ఆ రోజు వేతనంలో కోత విధిస్తున్నారు. కనీసం వారు నివాసం ఉండడానికి అయినా మంచి గదులు కేటాయిస్తారా అంటే అదీ లేదు. ఇటుక బట్టి రైస్ మిల్ ఆయా పరిశ్రమల యాజమాన్యాలు కేటాయించిన చిన్న గదుల్లో పదుల సంఖ్యలో వలస కార్మికులు బిక్కుబిక్కుమంటూ జీవనం చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ ప్రాంతంలో వలస కార్మికులు ఇంత దుర్భరంగా జీవిస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ మాత్రం నిద్రమత్తులో నుంచి బయటకు రావడం లేదు. కనీసం అధికారులైన ఈ పరిశ్రమల పై తనిఖీలు నిర్వంహించి, వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, వలస కార్మికుల వివరాలను సేకరించి, వారికి కార్మిక చట్టం ప్రకారం అందాల్సిన సౌకర్యాలు అందిస్తారన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

## కరీంనగర్ అసలు స్మార్ట్ సిటీ గా కనిపిస్తుందా...

# గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..?

అధికారుల నిర్లక్ష్యం తో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది... పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి...

స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా..

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి? అసలు కరీంనగర్ అసలు స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా, మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని, అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు. వాటి పురోగతి ఏమిటి పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయనీ ప్రశ్నించారు. వాటిని ఏయే పనులకు వినియోగించారనీ ప్రశ్నించారు. ఎంత ఖర్చు చేశారనీ వాటికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైన కార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## సింగిల్ విండో ఆర్థిక సాయం



**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి సింగిల్ విండో సభ్యుడైన చాకుంట గ్రామానికి చెందిన సాయిళ్ళ కొమురయ్య ఇటీవల మరణించారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు విండో తరపున చైర్మన్ మల్లారెడ్డి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ లంబు రాజిరెడ్డి, సొసైటీ కార్యదర్శి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్, అండర్-11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే




**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యపై సిపి అభిషేక్ మహంతితో మాట్లాడి పరిష్కరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా గంగాధర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చౌరస్తాలోని రోడ్డు పక్క ఆక్రమణలు తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి ప్రజలు ఇబ్బంది పడేవాళ్ళని, ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి పలు పత్రికల్లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయని, ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్ పి హెచ్ ఎస్ లో ఆహారోత్సవం




**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ పోషణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సాంబయ్య, శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద ,సుధారాణి, షరీఫ్, పాషా, వీరేందర్, శారద, సమత తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల సందర్శన



**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ ఆదేశానుసారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి. జగన్ మోహన్ రెడ్డి చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాధికారి విద్యార్థులు, కళాశాల సిబ్బందితో సమావేశము నిర్వహించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా చదవాలి అని సూచనలు ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఏ. శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి పట్టణానికి చెందిన ఎలిగేటి సూర్యకళ – రాములు 54,516 రూపాయల విరాళం ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, పోతు రాజు, కెల్లేటి మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 లో శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులాల సమన్వయ అధికారి కె. సురేష్ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్ గారు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమైన అతిథులు మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలని, భవిషత్తులో అన్ని పోటీ పరీక్షల్లో గణితమే ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను చూసి, విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల భయాన్ని విడిచిపెట్టాలని, గణితన్ని ఇష్టపడి చదువాలని, మన దైనందిన జీవితంలో గణితం చాలా ముఖ్యమని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, గణిత ఉపాధ్యాయులు వి. నవనీత్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, జె. నవతా రాణి, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం

**మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన పలు ఎజెండా అంశాల పై ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన పాలకవర్గ సభ్యులు.**

**ప్రశ్నోత్తరాల లో నగరపాలక సంస్థ పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యల పై సభలో సుధీర్ఘ చర్చ.**

**6 గ్రామాల విలీనం పై సర్వ సభ్య సమావేశంలో చర్చ... వ్యతిరేకిస్తూ సభ్యుల తీర్మాణం**

**సభ్యుల తీర్మాణం ప్రకారం... ప్రభుత్వం పునరాలోచన చేయాలి**

**పాలకవర్గం సభ దృష్టికి తెచ్చిన ప్రతి సనస్యను పరిష్కరించి... ప్రజలకు సౌకర్యం కల్పిస్తాం**

**సీఎం అస్యూరెన్స్ పెండింగ్ పనులు వారంలో ప్రారంభం చేసి పూర్తి చేస్తాం...**

**మేయర్ యాదగిరి సునీల్ రావు**





*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి)*

5 గ్రామాలు 1 మున్సిపాలిటీ ని రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థ లో విలీనంచేసే ఆలోచనను విరమించుకో వాలని కోరుతూ పాలకవర్గం సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సాధరణ సర్వ సభ్య సమావేశం శని వారం రోజు ప్రశాంతంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమక్షంలో జరిగిన ఈ సమావే శంలో పలు ఎజెండా అంశాల పై పాల కవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జీరో అవర్ ( ప్రశ్నోత్తరాల సమయం)లో పాలకవర్గ సభ్యులు డివి జన్ వారిగా ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. పలు పెండింగ్ అభివృద్ధి కార్యక మాలు, ప్రజా సమస్యనను సభ దృష్టికి తెచ్చారు. సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమ స్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభలో చేసిన విలీన గ్రామాల అంశం పై పునరాలోచన చేసి దాన్ని విరమించుకోవాలని సభలో ఏక గ్రీవంగా పాలకవర్గ సభ్యులు తీర్మాణం చేశారని తెలిపారు. గతంలో కలిగిన 8 గ్రామాల విలీనం తో నగరపాలక సంస్థ విస్తీర్ణం 65 పెరిగింది కాబట్టి మళ్లీ 6 గ్రామాలను విలీనం చేస్తే 150 కి. మీ విస్తీర్ణం పెరిగి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని సభలో చర్చించారని తెలి పారు. నగరపాలక సంస్థ లో అభివృద్ధి కి సరైన నిధులు లేక గతంలో విలీనం చెందిన 8 గ్రామాల ప్రజలకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని మల్లీ శివారు గ్రామాల విలీనం తో ప్రజలకు అన్యాయం జరగ డంతో పాటు నగరపాలక సంస్థ మీద భారం పెరుగుతుందని సభ్యులు కోరి నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ప్రస్తుతం ఆర్థికంగా భారంను మోసే పరిస్థితి లో లేదని రాష్ట్ర ప్రభుత్వం పాజి టివ్ దృక్పథం తో ఆలోచన చేసి చట్ట సభలో చేసిన తీర్మాణం ను విరమించు కొని రద్దు చేయాలని పాలకవర్గం కోరి నట్లు తెలిపారు. సభలో సభ్యులు తీర్మాణం చేసి రిజల్యూషన్ కాపీని జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కొత్తపల్లి మున్సిపా లిటీ కరీంనగర్ నగరానికి చాలా దూరంగా ఉండటం దుర్షెడ్, బొమ్మకల్ వ్యవసాయాధారిత గ్రామాలు చాలా ధూరంగా ఉన్నాయని తెలిపారు. వీటిని కలపడం ద్వారా నగరపాలక సంస్థ కు భారం పెరిగి చాలా ఇబ్బందులు వస్తా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలను కుంటే బొమ్మకల్, గోపాల్ పూర్, దుర్శెడ్ ను ఒక మున్సిపాలిటీ చేయా లని, చింతకుంట మల్కాపూర్ గ్రామా లను ఒక మున్సిపాలిటీ చేయొచ్చని తెలి పారు. దీని వల్ల ఆ ప్రాంతాల ప్రజలకు వెసులు బాటు దొరుకుతూ అభివృద్ధి చేసేందుకు సులభతరంగా ఉంటుం దని తెలిపారు. ఇప్పటికే గతంలో విలీనం చెందిన 8 గ్రామాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి కి నోచుకోలేవని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులు, సీఎం అస్యూరెన్స్ నిధులు రావడంతో కొంత వరకు అభివృద్ధి పనులు చేశామని తెలి పారు. ఇప్పుడు స్మార్ట్ సిటీ, సీఎం అస్యూ రెన్స్ నిధులు కూడ అయిపోయిన పరి స్థితి ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ సాధరణ నిధులతో అభివృద్ధి పనులు చేయడం చాలా బారం అన్నారు. సర్వ సభ్య సమావేశంలో 5 గంటల పాటు ప్రతి ప్రజా సమస్య పై సూదీర్గంగా చర్చ చేసి... సమస్యల పరి ష్కారం కోసం తగిన నిర్ణయాలు తీస్కు న్నామని తెలిపారు. పారిశుధ్యంతో పాటు లైటింగ్, పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాల పై సభలో చర్చించామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్క రించి ప్రజలకు కావల్సిన మౌలిక వస తులు కల్పిస్తామన్నారు. కరీంనగర్ నగ రపాలక సంస్థ పరిదిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నామని స్పష్టం చేశారు. నగ రంలో చేపట్టిన సీఎం అస్యూరెన్స్ అభి వృద్ధి పనులను కూడ ఈ వారంలో ప్రారంభం చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అమృత్ 2 లో విలీన గ్రామాల్లో 144 కోట్లతో చేప ట్టిన మంచి నీటి సరఫరా పైపు లైన్ పనులు కూడ కొనసాగుతున్నాయని తెలిపారు. వాటి పనులు పూర్తి చేసి ప్రజ లకు త్వరలోనే ప్రతి రోజు మంచి నీరు సరఫరా చేస్తామన్నారు. సీజన్ ప్రారంభం అయింది కాబట్టి దోమల నివారణ చర్యలో భాగంగా డివిజన్ వారిగా ఫాగింగ్ చేసేందుకు సరైన టైం లైన్ నిర్ణయించి ఫాగింగ్ పనులు చేప ట్టాలని పారిశుధ్య అధికారి అసిస్టెంట్ కమీషనర్ కు ఆదేశించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరో రెండు సర్వ సభ్య సమావేశాలు ఉంటాయని ఆ సమావేశాల్లో కూడా మిగిలిన సమ స్యలు ఏమైనా ఉంటే వాటిపై కూడ చర్చించి మమ్ము గెలిపించిన ప్రజలకు సేవలందిస్తామని తెలిపారు. సభలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పే చర్చించిన పాలకవర్గ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలి పారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికా రులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం




*చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):*

రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహించారు. కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ కిట్లు ప్రధానం చేశారు. మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, నవ తరం యూత్ అధ్యక్షుడు సాయి గణేష్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు చల్లా అనూష్, ఆకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి లో ధ్యాన దినోత్సవం



*చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):*

గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ ప్రథమ ద్యాన దినోత్సవాన్ని జరుపుకు న్నారు. చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ధ్యానం అనేది చికాకుగా ఉన్న మనసును శాంతపరిచి మీలో దాగి ఉన్న అనంతమైన శక్తి మూలాన్ని గుర్తించ డంలో సహాయపడే ఒక నైపుణ్యం వంటిదని అన్నారు. ధ్యానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ,రోగనిరోధక శక్తిని పెంచుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా జరుపుకున్న జాతీయ గణిత దినోత్సవం



*మెట్ పల్లి, డిసెంబర్21, ప్రజా జ్యోతి:*

జాతీయ గణిత దినోత్సవ పురస్కరించుకొని ముందస్తుగా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ ఎంపీ పిఎస్ పాఠశాల లొ ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బండారి మధు పాల్గొన్నారు. భారతదేశ గణిత శాస్త్రవేత్త రామానుజం చేసిన అద్భుతమైన కృషిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న గుర్తు చేసుకోవడం గణితశాస్త్రం పట్ల అవగాహన పెంచడానికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యా యులు అచ్చ విజయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, భారతీయ రాణి, నవత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ నూతన బూత్ అధ్యక్షుల నియామకాలు



*సుల్తానాబాద్ డిసెంబర్ 21(ప్రజాజ్యోతి)*

సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 17నూతన బూత్ అధ్యక్షుల నియామకాల ప్రారంభోత్సవం కార్యక్రమం సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని 2వ వార్డ్ లోని బూత్ నెంబర్ 202లో బిజెపి మున్సిపాల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్య క్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ లోని 202బూత్ అధ్యక్షులుగా దేశెట్టి సాయి కుమార్ నియామకం కావడం జరిగింది అని బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రముక్ అరుముళ్ళ పోషం , బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ ప్రముక్ పొల్సాని సంపత్ రావు , జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షు రాలు ఎస్ఎంసి వనజా, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కూకట్ల చంద్ర కళ, బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, శేకర్ మాస్టర్, 2వ వార్డ్ మహిళా కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో గణిత దినోత్సవం

*చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):*

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తుగా శ్రీనివాసరామానుజం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠ శాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గణిత ఉపాధ్యయులు కాని గంటి రాజమౌళి, గోళ్ళ గంగాధర్ లు పాఠశాల విద్యార్ధులకు గణిత క్విజ్, గణిత మేల , రామా నుజం గూర్చి వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ , హరిత, వెంకటేశ్వర రావు, ప్రార్ధన, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్షి , విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐఎన్టీయూసి తోనే తోనే కాంట్రాక్ట్ కార్మికుల సేవలకు గుర్తింపు

### – ఐఎన్టీయూసి, కోల్ మైన్స్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ ఆర్జీ–3 ఏరియా ఇంచార్జీ ఉడుత శంకర్



**రామగిరి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

కాంట్రాక్ట్ కార్మికుల సేవలకు గుర్తింపు నిచ్చి, రూ. 5 వేలను బోనస్ గా అందించిన ఘనత ఐఎన్టీయూసి తోనే సాధ్యమైందని కోల్ మైన్స్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ (ఐఎన్టీయూసి అనుబంధం) ఆర్జీ–3 ఏరియా ఇంచార్జీ ఉడుత శంకర్ అన్నారు. ఈ మేరకు శ్రీపాద భవన్ ఐఎన్టీయూసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అసలు కాంట్రాక్ట్ కార్మికులనేవారే ఎవరు లేరనీ చెప్పి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం మోసానికి గురి చేసిన, అధికారంలోకి వచ్చిన అనధికారంలోనే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో సింగరేణిలో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులను గుర్తించి 5000 రూపాయల దసరా బోనస్ గా అందుంచిందన్నారు. అంతేకాకుండా ఐఎన్టీయూసి సెక్రెటరీ జనరల్ గా జనక్ ప్రసాద్, కనీస వేతనాల కమిటీ చైర్మన్గా నియమితులైన వెనువెంటనే కాంటాక్ట్ కార్మికులకు చెల్లించే జీతభత్యాలపై ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. వచ్చే నాలుగు నెలల కాలంలో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంపు విషయంలో స్పష్టత రానందన్నారు. ఏనాడూ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయని యూనియన్లు, కార్మికులకు జీతభత్యాల పెంపు మాతోనే సాధ్యమైందనీ, ఉనికిని కాపాడుకునేందుకు బూటకపు నిరసన కార్యక్రమాలతో కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఏద్దేవా చేశారు. కాంట్రాక్టు కార్మిక సమస్యలు ఐఎన్టీయూసీ–కోల్ మైన్స్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ తోనే పరిష్కరించబడతాయని నమ్మి 70 శాతం కార్మికులు చేరికయ్యారన్నారు. ప్రచారాలతో ప్రలోభాలను గురిచేస్తున్న సదరు యూనియన్ నాయకులు వారు సాధించిన హక్కులపై, పరిష్కరించిన సమస్యలపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కోల్ మైన్స్ కాంట్రాక్టు వర్కర్ యూనియన్ ఆర్జీ మహిళా ఇంచార్జీ శ్రీమతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ కిరణ్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి, పంచాల కృష్ణమూర్తి, రథం రాజేశం, పులి శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, దుర్గం శంకర్, బాణేష్, నవీన్, సతీష్, గొర్రె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవం



**చొప్పదండి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవ సంబరాలు నిర్వహించారు. గణిత అధ్యాపకులు ఐలయ్య మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతి 22 డిసెంబర్ ను పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ప్రిన్సిపల్ శరత్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితాన్ని నేర్చుకోవాలని అన్నారు. అధ్యాపకులు శరత్ చంద్ర, ప్రకాష్ ,శ్రీధర్ ,మనోహర్, రాజశేఖర్, భరణి ,శ్రీనివాస్, రాజేంద్ర రెడ్డి, కొండయ్య, రాజమౌళి, అనిత ,హారిక, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మ్యాథ్స్ డే

### ప్రపంచ గణిత మేధావి రామానుజన్

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి**

ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని పురస్కరంచుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని , ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుక–మొగిలి గారు కరస్పాండెంట్ కైలాసం–గారు ఉపాధ్యాయులు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి కె రాము



**ధర్మపురి (డిసెంబర్ 21) ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా విద్యాధికారి కె రాము ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ కి చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ శ్రీ రేణుక దయానంద రెడ్డి 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు, ఒక బీరువాను అందించారు. ఈసందర్భంగా విద్యాధికారి దాతలను అభినందిస్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ సీతలక్ష్మి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, జ్యోతి, వంశి, రమేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మనుమరలి జన్మదినాన్ని పురస్కరించుకొని చెట్లు నాటిన తాత





**జగిత్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**

నూకపెల్లి సరస్వతి మాత ఆలయంలో జగిత్యాల పట్టణం వాణినగర్ కి చెందిన బొల్లం భవ్య దీక్షిత పుట్టినరోజు సందర్భంగా తన తాత బొల్లం పాపయ్య చెట్లను నాటాడు ఇలా ప్రతి ఒక్కరు తమ తమ జన్మదిన సందర్భంగా ఎక్కడైనా కానీ ఒక చెట్టు నాటితే వృక్షాలు గా పెరిగి ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు ఇలా ప్రతి ఒక్కరు చెట్లను నాటినట్టు అయితే పరియవేక్షణా కాపాడిన వాళ్ళము అవుతాము అని సూచించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని వారిని అభినదించారు.

# వృధాగా పోతున్న త్రాగు నీరు



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి**



జగిత్యాల పట్టణంలోని మిషిన్ భగీరథ పైప్ లు పలిగి రోడ్లపైకి వస్తున్న నీరుతులసినగర్ లింగపేట రోడ్డుపై రిపేర్ చేసిన మూడు రోజులకే మళ్ళీ పగిలి 10రోజులుగా నీరు వృధాగా పోతున్నాయి అని ప్రజలు పేర్కొంటున్నారు ...వాహన దారులకు అలగే పాదచారులకు ఇబ్బందులు అవుతున్నాయి అని వార్డు ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ఆధికారులు స్పందించి మరమ్మతులు చేపించాలని వార్డ్ ప్రజలు వేడుకుంటున్నారు

# లక్ష్మీ నరసింహ స్వామిని సతీసమేతంగా దర్శించుకున్న జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కెలోత్ రాము నాయక్



**ధర్మపురి (డిసెంబర్ 21) ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కెలోత్ రాము నాయక్ సతీసమేతంగా వచ్చి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు రమణయ్య సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందకుంట లో ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇల్లందకుంట, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి :**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని – వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత పదవులు పొంది నియోజకవర్గ ప్రజలకు సేవలందించలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ రావు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దిలీప్ రెడ్డి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మహిళ సాధికారత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**జగిత్యాల క్రైం డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ లో మహిళ సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ శనివారం రోజున నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పేరెంట్స్ కి పిల్లలకు అవగాహన సదస్సు మహిళా సాధికారత భేటీ బచావో బేటి పడావో పథకం గురించి ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత తోపాటు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పే అవగాహన కల్పించారు పిల్లలపై మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు అత్యవసర సమయంలో ఉపయోగపడే పోలీసు విభాగం 100 ఎమర్జెన్సీ రెస్పాండ్ సపోర్ట్ సిస్టం 112 నేషనల్ వుమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567 చిల్డ్రన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 సైబర్ క్రైమ్ నెంబర్ 1930 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు సమాజంలో జరుగుతున్న నేరాలు మోసాల పై విద్యార్థులకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీం స్వప్న గౌతమి హేమ హెడ్ మాస్టర్ శ్రీమతి సరోజన ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఐఎన్ టి యు సి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా గడ్డం రమేష్

**జగిత్యాల క్రైం డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**



జగిత్యాల మండలం తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో ఐ.ఎన్. టి. సి.యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా గడ్డం రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్ జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప గోనపల్లి మహేష్ మద్దెల నర్సయ్య బొజ్జ ప్రకాష్ బాలరాజు మల్లేశం లక్ష్మణ్ తిరుపతి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ స్కూల్ 2024 25 సి ఎన్ ఏపీఎస్ ఫలితాల్లో శివరామకృష్ణ రాష్ట్ర. స్థాయి ప్రథమ ర్యాంక్

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**

దేశవ్యాప్తంగా జరిగిన సిఎన్ ఏపీఎస్ 24 –25 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించిన 'ఓ' సిరీస్ లో భాగంగా నిర్వహించిన రీజినల్ ఒలంపియాడ్ ఇన్ మ్యాథమెటిక్స్ లో స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థి శివరామ కృష్ణ 8వ తరగతిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు ఆల్ ఇండియా లెవెల్లో ఆరవ ర్యాంకు, ఏడవ తరగతి లో లిత్యశ్రీ స్టేట్ 19 ర్యాంక్ ఆల్ ఇండియా లెవెల్ లో 66వ ర్యాంకు మరియు ముకుందప్రియ స్టేట్ 81 ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణం అని నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల ప్రకాష్ రావు పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సివో స్పార్క్ ఒలంపియాడ్ ఈటెక్నో మిడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్ తో శిక్షణ అందిస్తున్నామన్నారు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను విజయాలపై పాటుపడుతున్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఏజీఎం చైతన్యరావు మరియు ఆర్ఐ సత్యంరావు గ అకాడమిక్ డీన్ మనోజ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు



# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**–జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**



వయోవృద్ధులైనకన్నతల్లి,దండ్రులపోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణచట్టం సెక్షన్2(బీ), సెక్షన్4(1),సెక్షన్24కిందనమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు,కూతుర్లు,మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో పెగడపల్లి మండలం దివికొండ గ్రామానికి చెందిన ఏనుగందులవెంకటి,పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి గ్రామానికి చెందిన మ్యాక సుగుణమ్మ, జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మ ల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను,కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల, వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలనురిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకనిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారి కి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను,కూతుర్లను, హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయ ఏవో.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**

తాగునీటి సరఫరాలో ఇబ్బందులులేకుండా చూడాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఫీల్డర్ బెడ్ ను మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తో కలిసి శనివారం పరిశీలించారు.తీన్ ఖని పరిసర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా సరిగా రావడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురగా వెంటనే స్పందించిన చైర్పర్సన్ అధికారులతో పరిశీలించారు.ప్రతీ రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా పైప్ లైన్లు ఇబ్బందులు ఉంటే మరమత్తులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించాలని పేర్కొన్నారు. ప్రతీ నల్లా కనెక్షన్కు సమృద్ధిగా తాగునీరు సరఫరా చేయాలని, నీటి సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి మరియు స్థానిక కౌన్సిలర్ బాలే శంకర్ కౌన్సిలర్ నక్క జీవన్ మరియు ఏఈ శరణ్ మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ శాఖలో విలీనం చేయాలి

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే విద్యాశాఖల విలీనం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు సిపిఎస్ కృష్ణారావు, టీఎస్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సలహాదారుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 12వ రోజు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు వెట్టి చాకిరి చేసి విసిగిపోయి ఉద్యమం దాకా వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు.సమగ్ర శిక్ష ఉద్యోగులది గొంతెమ్మ కోరికలు కావని వారి డిమాండ్ లో న్యాయం ఉందని అన్నారు. లక్ష్యాన్ని ముద్దాడే వరకు పోరాటం ఆపవద్దని సూచించారు. కాగా రోజుకో రీతిలో నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 12వ రోజు శనివారం రహదారిపై విద్య బోధన కార్యక్రమం నిర్వహించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్, కోశాధికారి మహేష్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య నోడల్ అధికారి కి సన్మానం

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**



జగిత్యాల జిల్లా ఇంటర్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బొప్పరాతి నారాయణను తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ –475 జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. నారాయణ అధ్వర్యంలో రానున్న ఇంటర్ వార్షిక పరీక్షల్లో జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. శాలువా, బొకేలతో డిఐఈఓ ను సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీజీజెఎల్ ఎ–475 అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రచన, రాష్ట్ర కౌన్సిలర్లు బి.శ్రీహరి, కె. శ్రీనివాస్, సంఘ నాయకులు వి. రమేష్, ఎ. సంతోష్ కుమార్, సిహెచ్.నర్సింగం, మహేష్ , సమీనా, ఎస్.సునీత, ఎం.శ్రీలత, జె. మాధవి, వి.శిల్ప, దేవస్వరూప పాల్గొన్నారు.

## ప్రపంచ గణిత మేధావి రామానుజన్

**జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:**

ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని , ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుక–మొగిలి కరస్పాండెంట్ కైలాసం ఉపాధ్యాయులు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు పుట్టినిల్లుగా సుల్తానాబాద్





### కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్స్ శనివారం సాయంత్రం ముగిసాయి. వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందినజట్టులకు, విజేతలకుఎమ్మెల్యే చేతులమీదుగాబహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ ను ప్రవేశపెట్టారని చెప్పారు. ఇది క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పారు. క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో క్రీడారంగం అభివృద్ధికి మునుముందు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అబ్బాయి గౌడ్ చిలక సతీష్, డివైస్ఓ సురేష్, ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రిస్మస్ ఉత్సవాలు, విందు కార్యక్రమం



**ధర్మపురి (డిసెంబర్ 21)ప్రజా జ్యోతి:**

క్రిస్మస్ 2024పండగను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రిస్మస్ ఉత్సవాలు,విందు కార్యక్రమం గొల్లపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ (గోవిందపల్లి రోడ్డు) యందు కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ బి యస్ లత నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ బి యస్ లత మాట్లాడుతూ దేవుని పై విశ్వసం ఉంచాలని, సన్మార్గంలో జీవించాలని,ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు.మానవులు సాధారణ జీవితం గడిపి మంచి మార్గం జీవిచాలనిఅన్నారు.ఈకార్యక్రమంలో ఆరు మండలంల తహసీల్దార్ లు,మండలం లలోని వివిధ చర్చిలకు సంబందించిన పాస్టర్లు,ఏసుక్రీస్తు విశ్వకులు శ్రీనివాస్, మధు,శాంతికుమార్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో గ్రామాలను కలుపొద్దని కలెక్టర్ కు వినతి పత్రం



**కరీంనగర్ రూరల్,డిసెంబర్ 21,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ నగరపాలక సంస్థలో తమ గ్రామాలను విలీనం చేయొద్దని శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్షెడ్,గోపాలపూర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా రైతు నాయకులు మంద రాజమల్లు మాట్లాడుతూ కరీంనగర్ మునిసిపల్ కార్పోరేషన్ లో మా గ్రామలు దుర్షెడ్ గోపాల్ పూర్ గ్రామలను విలీనం చేయుటను విరమించు కోవాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు,ముఖ్యంగా మా గ్రామాల్లో వ్యవసాయం చేసేవారే అధికంగా ఉన్నారని,ఉపాది హామీ కూలీలు ఇతరత్రా వ్యవసాయ కూలి పనులు చేసుకొని జీవిస్తున్నారని అలాంటి గ్రామాలను మునిసిపల్ కార్పోరేషన్లో విలీనం చేయుట సరికాదన్నారు,ఈ కార్యక్రమంలో దుర్షెడ్ సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి,గోపాలపూర్ మాజీ సర్పంచ్ ఊరడి మంజుల మల్లారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు సుంకిశాల సంపత్ రావు,అరె శ్రీకాంత్, మాజీ సింగల్ విండో చైర్మన్ మంద రాజమల్లు, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, కోరు కంటి వెంకటేశ్వరరావు, శ్రీరామోజు తిరుపతి, గోనె నరసయ్య, ముత్తునూరి రాజ కమల్, గుండేటి కుమార్, రైతులు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్21, ప్రజాజ్యోతి**



శ్రీనివాస రామాంజనేయుల జయంతి నిపుర స్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవంగా సందర్భంగా హుజురాబాద్ మండలంలోని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది విద్యార్థులను పాల్గొన్నారు..

## గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి

**మల్లాపూర్ డిసెంబర్ 21,ప్రజాజ్యోతి:**



అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ కు వెళ్లి చూపించుకున్న ఆరోగ్యం కుదుటపడక పోవడంతో మనస్థాపానికి గురై గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన తోట రాజం(60) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పలుమార్లు హాస్పిటల్ కి వెళ్లినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనస్థాపానికి గురై గడ్డి మందు తాగి మృతి చెందాడు. మృతుడి భార్య తోట లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపారు.

## అప్పులు తీర్చలేక రైతు ఉరి వేసుకొని మృతి

**మల్లాపూర్ డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**



అప్పు చేసి పంటకు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటకి పెట్టుబడి డబ్బులు ఎల్లాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై ఉరి వేసుకుని రైతు మృతి చెందిన ఘటన మండలం లోని వెంకట్రావు పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం.. మండలంలోని వెంకటరావు పేట గ్రామానికి చెందిన మిట్టపల్లి జీవన్ రెడ్డి (40) అనే రైతు అప్పు చేసి కౌలుకు భూమి తీసుకుని పంట సాగు చేశాడు. చేసిన పంటలో పెట్టుబడి కూడా ఏళ్లకపోవడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందాడు.మృతుడి భార్య మిట్టపల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపారు.

## జన వికాస ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షకునికి సన్మానం



**హుజురాబాద్, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:**

జన వికాస ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షకునికి ఘన సన్మానం చేశారు. శనివారం పట్టణంలోని జన వికాస కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో సుమారు పది మంది మహిళలకు శిక్షణ ఇచ్చిన కందుగుల గ్రామానికి చెందిన ఇమ్మడి దేవేందర్ ను ఆ సంస్థ సభ్యులు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జనవికాస ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు కుట్టు మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు కుట్టు మిషన్, అల్లికలు, ఎంబ్రాయిడరీ వర్క్స్ శిక్షణ తీసుకోవడం ద్వారా కుటుంబ ఖర్చుల కోసం సంపాదించుకునే వీలు ఉంటుందని అన్నారు.

## ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం



**హుజురాబాద్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:**

మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వేల్పుల రత్నంను ఎంఐఎఫ్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... మాదిగ కులస్తుల సమస్యల కోసం అనునిత్యం పోరాడే వేల్పుల రత్నం మాదిగ మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్, మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, ప్రజాసంఘాల నాయకులు దాట్ల ప్రభాకర్, కట్కూరు రాజేందర్, రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, సందెల వెంకన్న, తగరు స్వామి, ఇమ్మడి వేణు, సిరికొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ను ఢీకొట్టిన లారీ

### తప్పిన పెను ప్రమాదం





**కొడిమ్యాల,డిసెంబర్ 21,(ప్రజాజ్యోతి):**

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను లారీ ఢీకొట్టిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ శివారులో డబుల్ బెడ్ రూం వద్ద వేములవాడ నుండి కొండ గట్టు వైపు వెళ్తున్న లారీ రోడ్డు ప్రక్కన గల ట్రాన్స్ఫార్మర్లను ఢీకొట్టగా రెండు ట్రాన్స్ఫార్మర్ లు,మూడు విద్యుత్ స్తంభాలు విరగడం జరిగిందని,ఈ ఘటన వల్ల సుమారుగా 7 లక్షల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు.కాగా లారీ డ్రైవర్ నిర్లక్ష్యం,అతివేగంతో నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని తెలిపారు.ఈ ఘటనపై విద్యుత్ అధికారులు పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

– ఈనెల 17న భాగ్యనగరంలో మొదలైన పాదయాత్ర 30వ తారీకు అయోధ్య...

– కోరుట్ల పట్టణంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు







**కోరుట్ల డిసెంబర్ 21 ప్రజాజ్యోతి**

రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈనెల 17వ తేదీన భాగ్యనగరంలో ప్రారంభమైంది ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది ఇట్టి కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం చేపడుతున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామ నామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్రను ముందుకు కొనసాగించారు ఇట్టి పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు జువ్వాడి నర్సింగరావు బిక్ష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రామరాజ్యస్థాపనకోసం చేపట్టిన రామ స్వర్ణపాదుకల పల్లకి యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు రాముడు ఒక్కరికే దేవుడు కాదని భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆయన దేవుడని ఆయనను స్మరిస్తూ రామరాజ్య స్థాపన కోసం చేస్తున్న ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఇలాంటి ఆటంకాలు జరగకుండా ముందుకు సాగాలని ఆ శ్రీరాముని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కర్ణాకర్ రావు నేరెళ్ల దేవేందర్ ముత్యాల గంగాధర్ కస్తూరి రమేష్ కట్కమ్ దివాకర్ నేతి శ్రీనివాస్ తునికి సాయి లింగారెడ్డి జంగ స్వామీ యూట్యూబ్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## యూసఫ్ నగర్ మహా పడిపూజ లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల డిసెంబర్ 21 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలోని శివాలయంలో ఈరోజు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు అంతకుముందు సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి స్వగృహంలో జరిగిన పడిపూజలో కృష్ణారావు పాల్గొన్నారు యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు వెంకటరావు పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు

